గోండ్వానా కాలంనాటి జెర్రి

గుర్తించిన సీసీఎంబీ

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): నాలుగు శతాబ్దాల నాటి గోండ్వానా కాలం జీవరాశులను సీసీఎంబీ పరిశోధకులు గుర్తించారు. అతి ప్రాచీన భౌగోళిక నేపథ్యం ఉన్న గోండ్వానా కాలం నాటి భారతీయ ద్వీపకల్పంపై ప్రత్యేక దృష్టి సారించిన పరిశోధకులు నాటి జీవభౌగోళిక చరిత్రను అంచనా వేశారు. ఖండాంతర వైకారి మూలాలు ఆసియా, ఆస్ట్రేలియాతోపాటు భారత్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్నట్టు తేల్చారు. ఈ క్రమంలో మాలిక్యూలార్ డాటా పరిశీలించి పాకెడు పురుగు 'జెర్రి'కి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని సీసీఎంబీకి చెందిన జాన్వి జోషీ పరిశోధన బృందం తెలుసుకునేందుకు అధ్యయనం చేస్తున్నది. ఇందుకోసం ఆ బృందం పశ్చిమ కనుమల్లోని పలు కొండప్రాంతాల్లో ఏడాది కాలంగా సంచరిస్తూ పరిశోధన సాగిస్తున్నది. ఈ క్రమంలోనే 400 ఏళ్ల నాటి జెర్రి మూలాలను కనుగొన్నట్టు వెల్లడించింది. జీవ వైవిధ్యం, పురాతన వైవిధ్యం గోండ్వానా అవశేషాలను సూచిస్తున్నాయని, అండమాన్ దీవుల నుంచి 11 పుటేటివ్ జాతుల ఆవిష్కరణ ఐదు రెట్లు ఎక్కువగా ఉన్నదని తెలిపింది.

గాంధీలో మహిళా డాక్టర్‌పై రోగి దాడి

అడ్డగుట్ట, సెప్టెంబర్ 11: హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యురాలిపై దాడికి పాల్పడ్డాడో రోగి. బన్సీలాల్ పేట ప్రాంతానికి చెందిన ప్రకాశ్ అనే వ్యక్తిని అతని భార్య చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తీసుకొచ్చింది. బుధవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో క్యాజువాలిటీ వార్డులో విధులు నిర్వహిస్తున్న జూనియర్ మహిళా డాక్టర్ల వద్దకు ప్రకాశ్ వచ్చి.. ఓ వైద్యురాలిపై దాడిచేశాడు. ఒక్కసారిగా షాక్‌కు గురైన సహచర వైద్యులు వెంటనే తేరుకొని అతడిని పక్కకు నెట్టేశారు. చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో పోలీసులు ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకొన్నారు. జూనియర్ డాక్టర్ల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రకాశ్ మానసికస్థితి సరిగా లేదని, దాడిచేసిన సమయంలో మద్యం మత్తులో ఉన్నట్టు ప్రాథమిక సమాచారం. కాగా గాంధీలో జూనియర్ డాక్టర్లకు రక్షణ కరువైందని, ఘటనపై వెంటనే స్పందించాలని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ దవాఖాన సూపరింటెండెంట్ రాజకుమారిని కోరారు.

ఏపీలో వ్యాన్ బోల్తా.. ఏడుగురు దుర్మరణం

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ) : ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిలకవారిపాకల సమీపంలో మినీ వ్యాన్ బోల్తాపడగా ఏడుగురు కూలీలు దుర్మరణం చెందారు. టీ నరసాపురం మండలం బొర్రంపాలెం నుంచి జీడిపిక్కల లోడుతో తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తాడిమళ్లకు ఓ మినీ వ్యాన్ మంగళవారం బయల్దేరింది. దేవరపల్లి మండలం చిలకవారిపాకలు సమీపంలో బుధవారం తెల్లవారుజామున అదుపుతప్పి పంటబోదెలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో జీడిపిక్కల కింద ఇరుక్కుని ఏడుగురు కూలీలు దుర్మరణం చెందారు.

జగన్ లండన్ టూర్‌కు క్లియరెన్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ) : ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టు భారీ ఊరట కల్పించింది. జగన్ పాస్ పోర్టు రెన్యువల్‌ను ఐదేళ్లకు పెంచాలని అధికారులను ఆదేశించింది. దీంతో జగన్ లండన్ టూర్‌కు క్లియరెన్స్ లభించింది.

పెసర్ల కొనుగోలుపై చేతులెత్తేసిన సర్కారు

- నాఫెడ్ రూల్స్ ఒప్పుకోవని మార్క్‌ఫెడ్ వివరణ
- కొనుగోలుకు అనుమతివ్వని రాష్ట్ర ప్రభుత్వం
- లబోదిబోమంటున్న రైతులు



హైదరాబాద్, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ): తడిసిన పెసర్ల కొనుగోలుపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసిపోయిన పెసర్లను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ అధికారులు నిరాకరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ నిబంధనలు ఒప్పుకోవని చెప్తున్నారు. తద్వారా రైతుల నుంచి పెసర్ల కొనుగోలును నిలిపివేశారు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. మొన్నటివరకు కనీసం మద్దతు ధర కూడా లభించకపోవడంతో నష్టపోయిన రైతులు ఇప్పుడు వర్షాలతో పంట తడిసి మరింత నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెసర్లకు మద్దతు ధర దక్కకపోవడంపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రశ్నించడంతో ప్రభుత్వం ఎట్టకేలకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసింది. నాఫెడ్ సహకారంతో కొనుగోళ్లు ప్రారంభించింది. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా పెసర పంట తడిసిపోయింది. తడిసిన పంటను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ అధికారులు నిరాకరిస్తున్నారు. ఇందుకు నాఫెడ్ నిబంధనలు అంగీకరించవని చెప్తున్నారు. నాఫెడ్ నిబంధనల ప్రకారం తేమ శాతం 12కు మించితే కొనుగోలు చేయబోమని అంటున్నారు. దీంతో పెసరు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, కామారెడ్డి, మహబూబాబాద్ రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం

రాష్ట్రంలో 64,175 ఎకరాల్లో పెసర పంట సాగు కాగా 17,841 టన్నుల ఉత్పత్తి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అత్యధికంగా ఖమ్మంలో 14 వేల ఎకరాలు, వికారాబాద్‌లో 12,500, సంగారెడ్డిలో 11 వేలు, మహబూబాబాద్‌లో 5 వేలు, కామారెడ్డిలో 4,600 ఎకరాల్లో పెసర పంట సాగైంది. ఇప్పటివరకు పెసర్ల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్‌పైనే ఆధారపడింది. నాఫెడ్ అనుమతిచ్చే కోటా కోసం ఎదురు చూసింది. ఆ మేరకు మాత్రమే కొనుగోలుకు నిర్ణయించింది. సొంతంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కొనుగోలు కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలొస్తున్నాయి. వర్షాలతో తడిసిపోయిన పంటను కొనుగోలు చేసేందుకు నాఫెడ్ అంగీకరించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తడిసిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కానీ, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మార్క్‌ఫెడ్‌కు ఎలాంటి ఆదేశాలు రాలేదు. తడిసిన పెసర్ల కొనుగోలుకు వెంటనే ఆదేశాలు జారీచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఈసీ పట్టభద్రుల ఓట్ల నమోదును చేపట్టాలి

- రాజకీయ పార్టీల సమావేశంలో బీఆర్ఎస్ సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ) : పట్టభద్రుల ఓట్ల నమోదును ఎన్నికల సంఘమే చేపట్టాలని ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ సూచించింది. రాజకీయ పార్టీలకు బాధ్యత అప్పగిస్తుండడంతో పూర్తిస్థాయిలో ఓటర్ల నమోదు జరగడం లేదని పేర్కొంది. బుధవారం బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాధారణ ఓటర్ల జాబితా ప్రక్షాళన, గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దూదిమెట్ల బాలరాజు యాదవ్, రాకేశ్‌కుమార్, పల్లె రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు యాదవ్ పలు సూచనలు చేశారు. ఈ నెల 30 నుంచి ప్రారంభం కానున్న కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును ఎన్నికల సంఘమే చేపట్టాలని కోరారు.

అటవీ శాఖ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- అటవీ అమరవీరులకు పోడెం వీరయ్య, ఆర్ఎం డోబ్రియాల్ నివాళి

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): అటవీ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో అమరులైన వారి త్యాగాలు మరువలేనివని, అడవుల సంరక్షణ కోసం వారు చేసిన ప్రాణత్యాగాలకు విలువకట్టలేమని అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొడెం వీరయ్య పేర్కొన్నారు. అటవీ శాఖ అమరవీరుల దినం సందర్భంగా బుధవారం నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని అమరుల స్మారక చిహ్నం వద్ద పొడెం వీరయ్య, అటవీ దళాల ప్రధాన సంరక్షణాధికారి ఆర్ఎం డోబ్రియాల్ తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. అడవులకూ, ఆదివాసీలకు అవినాభావ సంబంధం ఉన్నదని, నిజమైన అడవుల పరిరక్షకులు ఆదివాసీలేనని చెప్పారు. అడవుల పరిరక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు. ఆర్ఎం డోబ్రియల్ మాట్లాడుతూ.. 1984 నుంచి ఇప్పటివరకు విధి నిర్వహణలో 22 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారంటూ వారి సేవలను స్మరించుకున్నారు.

ఐఎంజీ భారత్‌కు భూములపై పిటిషన్లు కొట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): నాటి ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన 855 ఎకరాల భూమి, పలు క్రీడా స్టేడియాల నిర్వహణను ఐఎంజీ భారత్ అకాడమీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ఓ ప్రజాహిత వ్యాజ్యంతోపాటు పలు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఐఎంజీబీకి భూముల కేటాయింపుల వ్యవహార అంశాలు గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భార్య విజయమ్మ వేసిన పిల్‌లో, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి దాఖలు చేసిన క్రిమినల్ కేసులోనూ ఉన్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాస్‌రావుతో కూడిన ధర్మాసనం పేర్కొంది. వీటి గురించి చెప్పకుండా సీనియర్ జర్నలిస్ట్ ఏబీకే ప్రసాద్, ఎంపీ విజయసాయిరెడ్డి, న్యాయవాది శ్రీరంగారావు 2012లో దాఖలు చేసిన పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది. చట్టం చదరంగం ఏమీ కాదని ఘాటుగా స్పందించింది. నాటి క్రీడల మంత్రి పీ రాములుకు విజయసాయిరెడ్డి రాజకీయ ప్రత్యర్థి అని గుర్తుచేసింది.

ప్రజాపాలన దినంగా సెప్టెంబర్ 17

హైదరాబాద్, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ): సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌తోపాటు అన్ని జిల్లాకేంద్రాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించనున్న ప్రజాప్రతినిధుల పేర్లను ఖరారు చేశారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారు. జిల్లాల్లో మంత్రులు, స్పీకర్, మండలి చైర్మన్ పతాకావిష్కరణ చేస్తారు.

ఢిల్లీ మద్యం విధానం కేసులో పిళ్లైకి బెయిల్

హైదరాబాద్, సెప్టెంబర్11 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ మద్యం విధానం కేసులో హైదరాబాద్ వ్యాపారి అరుణ్ రామచంద్ర పిళ్లైకి ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. పిళ్లైని ఈడీ 2023 మార్చిలో అరెస్ట్ చేసింది. పలుమార్లు ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసింది.

నేటి నుంచి ఎడ్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఈడీ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించే ఎడ్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్ గురువారం నుంచి ప్రారంభంకానుంది. 17 వరకు రిజిస్ట్రేషన్‌కు, 20 వరకు వెబ్ ఆప్షన్లకు, 21న వెబ్ ఆప్షన్ల సవరణకు అవకాశం కల్పించగా, 25న సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన వారు 30లోగా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని ప్రవేశాల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ రమేశ్‌బాబు సూచించారు.

14 వరకు ఆధార్ ఫ్రీ అప్‌డేట్

హైదరాబాద్, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ) : ఆధార్ కార్డులో పొరపాట్లను ఫ్రీగా అప్‌డేట్ చేసుకునేందుకు 14 వరకు గడువు ఇచ్చారు. ఆధార్ అప్‌డేట్‌కు గుర్తింపు, చిరునామా రుజువులు సమర్పించాల్సి ఉంటుంది. ఉడాయ్(యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా)మీ సమాచారాన్ని రికార్డుల ప్రకారం సరిచూసి అప్‌డేట్ చేస్తుంది. ఈ నెల 14 తర్వాత ఆధార్ అప్‌డేట్‌కు రూ.50 చెల్లించాల్సి ఉంటుంది.

దసరా, దీపావళికి 24 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): దసరా, దీపావళి సందర్భంగా సికింద్రాబాద్-తిరుపతి, శ్రీకాకుళం-తిరుపతి రైల్వే స్టేషన్ల మధ్య 24 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ రైళ్లు కాచిగూడ, ఉందానగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, కర్నూల్, డోన్, కడప, రేణిగుంట మీదుగా నడుస్తాయన్నారు. రేణిగుంట, నెల్లూరు, తెనాలి, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, కొత్తవలస, చీపురుపల్లి స్టేషన్ల మీదుగా అక్టోబర్ 5 నుంచి నవంబర్ 11 వరకు నడుస్తాయని పేర్కొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నం.లు. C/E.29/Elec/M/SC/17/PA/S &T/OT/2024-25, తేది: 10.09.2024 PUB/0900

దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున దిగువ తెలిపిన పనుల కొరకు 03.10.2024న 15.00 గం.వరకు. ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01, ఇ-టెండర్ నం.: C/E.29/Elec/M/ SC/17/PA/S& T/OT/ 2024-25, ఇ-టెండర్ నం. E-M-SC-17-OT-2024-25. పని పేరు: సికింద్రాబాద్ డివిజన్: ఎల్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ - షెడ్యూల్ - A(i) కాజీపేట జంక్షన్ విజయవాడ - GLA పద్ద స్టేజింగ్‌తో MABD, TAA & పాత వాటర్ ట్యాంక్ వద్ద పాత వాటర్ ట్యాంకులు రిప్లేస్‌మెంట్, (ii) CKN, BKL, YP, GNN, LC No. 106 & JPTN వద్ద MDR & MTMI మరియు పాత వాటర్ ట్యాంక్ వద్ద స్టేజింగ్‌తో సహా పాత వాటర్ ట్యాంక్ రిప్లేస్‌మెంట్ (iii) డోర్నకల్ జక్షన్: ADEN/DKJ ఆఫీస్ వద్ద స్టేజింగ్‌తో పాత వాటర్ ట్యాంక్ (300 KL) రిప్లేస్‌మెంట్. (iv) TDU స్టేషన్ వద్ద స్టీల్ స్టేజింగ్‌తో సహా GRP ట్యాంక్‌తో ప్రస్తుతమున్న వాటర్ ట్యాంక్ రిప్లేస్‌మెంట్ (v) చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద క్విక్ వాటరింగ్ ఫెసిలిటీస్ ఏర్పాటు, (vi) సనత్‌నగర్ - కాజీపేట్ జంక్షన్ - భువనగిరి వద్ద స్టేజింగ్‌తో సహా పాత వాటర్ ట్యాంక్ రిప్లేస్‌మెంట్ మరియు పాత వాటర్ ట్యాంక్ SNF రిప్లేస్‌మెంట్ - 3 నం.లు, షెడ్యూల్ - B(1) MQR - మార్కెట్ రోడ్ వద్ద ప్రస్తుతమున్న PF - 2/3 రిహాబిలిటేషన్. (ii) లింగంపేట జగిత్యాల (LPJL) వద్ద కొత్త FOB ఏర్పాటు. (iii) నవానేడ్గి (NAW) వద్ద ML నుండి HL వరకు PF -02 ఎత్తుపెంచుట మరియు (iv) వంగన్‌పల్లి స్టేషన్ వద్ద 3m వెడల్పు FOB కి ప్రతిపాదన షెడ్యూల్ - C-I. SC డివిజనల్ 6 లొకేషన్స్ వద్ద గిర్డర్ బ్రిడ్జీల పై ట్రాక్ సర్క్యూట్‌కు HASS DAC పారలాల్ ఏర్పాటు (1) 1926 BT ట్రాక్ సర్క్యూట్ SC- HSJ UP బ్రిడ్జ్ నం. 242. 2) 1917 AT ట్రాక్ సర్క్యూట్ SC - HSJ Dn బ్రిడ్జ్ నం. 242. 3) 1925 AT ట్రాక్ సర్క్యూట్ SC - HSJ Dn బ్రిడ్జ్ నం. 244. 4) 1925 BT ట్రాక్ సర్క్యూట్ SC - HSJ Dn బ్రిడ్జ్ నం. 245. 5) 1T ట్రాక్ సర్క్యూట్ HSJ UP B.No. 239. 6) 25/27T ట్రాక్ సర్క్యూట్ HSJ Dn B.No. 239. 2) సికింద్రాబాద్ మరియు హుస్సేన్‌సాగర్ మధ్య ఆటోసిగ్నలింగ్ సెక్షన్‌లో పవర్ సప్లై అరేజిమెంట్స్ పటిష్టపరుచుట. షెడ్యూల్ డి- ఖానాపూర్ వద్ద RL ప్లాట్‌ఫాంతో గూడ్స్‌షెడ్ ఫెసిలిటీ కొరకు డెవలప్ చేసిన అడిషనల్ లూప్‌లైన్ కొరకు సిగ్నలింగ్ ఏర్పాటు-విద్యుత్ ఏర్పాటు. టెండరు విలువ: రూ. 1,46,33,652.18/-, బయానా: 2,32,200.00, టెండర్ ఫారం : రూ. 0.00, పూర్తిచేయు కాలం: 6 నెలలు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (M) సికింద్రాబాద్

ఓపెన్ టెండర్ నోటీస్ నం. B-E29-TRD-TNDR-10-24-25, తేది: 11.09.2024 PUB/0901

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారుచే IREPSలో టెండర్ కోరబడుచున్నవి

టెండరు నం. B/E.29-TRD-TNDR-10-2024-25 పని పేరు: విజయవాడ డివిజన్: విజయవాడ డివిజన్‌లో BZa - DVD సెక్షన్‌లో అండర్ గ్రౌండ్ కేబుల్ (UG) లోకి 33 KV ఓవర్‌హెడ్ పవర్ లైన్ క్రాసింగ్ 09 నంబర్లు కన్వెర్షన్. సుమారు విలువ : రూ. 1,53,41,812.22, పూర్తి చేయు కాలం: 12 నెలలు, బిడ్ సెక్యూరిటీ (బయానా): రూ. 2,26,700.00, ముగింపు తేది: 03.10.2024న 15.00 గం.

క్ర.సం. 1-టెండరు ఫారం ధర: రూ. లేదు

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TRD, విజయవాడ A1160

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

మేకిన్ తెలంగాణే లక్ష్యం

ఏఐని అందరికీ అందుబాటులోకి తేవాలి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలిపేలా 'మేకిన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్‌లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూసీఎఫ్ఐ) హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలోని ఓ హోటల్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందన్నారు. ఇక ఉద్యోగుల సృజనాత్మకతను వెలికితీసి ఆయా రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని కొనియాడారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఈసీఐఎల్, ఎన్ఎండీసీ, ఆర్టీసీ, ధర్మోపాడ్స్, ధర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్‌కో, కెసీపీ సిమెంట్స్, హెఏఎల్, మిధాని, బీఈఎల్ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకాలు అందజేశారు.

క్యూసీఎఫ్ఐ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల్లోనూ ఏఐ భాగమైపోయిందని, దీనిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన విధానాలతో ముందుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల భవిష్యత్ అవసరాలు తీర్చేలా స్కిల్డ్ వర్శిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏఐ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫోరం జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణారావులు కూడా మాట్లాడారు.

వాణిజ్య

2 రోజుల్లో 1,000 అప్

మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: బంగారం మళ్లీ ప్రియమవుతున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌కావడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో గడిచిన రెండు రోజుల్లో పుత్తడి ధర రూ.1,000 ఎగబాకింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం ధర మరో రూ.500 పెరిగి రూ.74,600 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.74,100గా ఉన్నది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. పారిశ్రామికవర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఉండటంతో కిలో వెండి రూ.500 అధికమై రూ.85 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 22 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.380 అధికమై రూ.67,150కి చేరుకోగా, 24 క్యారెట్ ధర రూ.410 ఎగబాకి రూ.73,250కి చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.500 ఎగబాకి రూ.91,500 పలికింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 2,550.90 డాలర్లు పలుకగా, వెండి 29.11 డాలర్లకు చేరుకున్నది.

మళ్లీ భారత్‌కు ఫోర్డ్?

సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు.. ధర రూ.9.99 లక్షలు

న్యూఢిల్లీ/చెన్నై, సెప్టెంబర్ 11: భారతీయ మార్కెట్‌కు గుడ్‌బై చెప్పిన అగ్రరాజ్యం ఆటో దిగ్గజం ఫోర్డ్.. త్వరలోనే రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. ఆ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ రాష్ట్రంతో మూడు దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని కొనసాగించాలని, చెన్నైలోని ప్లాంట్‌ను తిరిగి తెరవాలని స్టాలిన్ కోరారు. ఈ మేరకు తమిళనాడు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఫోర్డ్ పునరాగమనంపై తిరిగి అంచనాలు ఏర్పడుతున్నాయి. కాగా, 2021లో భారతీయ మార్కెట్ నుంచి ఫోర్డ్ వైదొలగిన విషయం తెలిసిందే. భారీ నష్టాల తోనే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. అంతేగాక చెన్నైలోని తమ ప్లాంట్‌నూ జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు అమ్మాలనుకున్నది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో కొత్త ప్రణాళికలకు శ్రీకారం కూడా చుట్టింది. అయితే మళ్లీ పెద్దగా కదలికలేవీ లేక పోవడంతో ఫోర్డ్ రాక సందిగ్ధంలో పడింది. కానీ స్టాలిన్ అభ్యర్థనకు ఫోర్డ్ నుంచి సానుకూల స్పందనే వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఫోర్డ్‌పై మళ్లీ ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. ఇదిలావుంటే చెన్నై ప్లాంట్‌లో హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ)ను తయారు చేసేందుకు ఫోర్డ్ ఆసక్తితో ఉన్నట్టు సమాచారం. 1990లో ఫోర్డ్.. భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 2019లో మహీంద్రా అండ్ మహీంద్రాతో జట్టు కట్టినా కలిసిరాలేదు. కరోనా పరిస్థితుల నడుమ పూర్తిగా దేశీయ మార్కెట్‌కు దూరమైంది.

ఎంజీ మోటర్ సరికొత్త ఈవీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: ఎంజీ మోటర్.. దేశీయ మార్కెట్లోకి మరో ఈవీని పరిచయం చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.9.99 లక్షలు. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 38 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్, 8.8 ఇంచుల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఫోన్ చార్జింగ్, ఆటోమేటిక్ ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగ్, ట్రైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 3.3 కిలోవాట్ల ఏసీ చార్జర్ 13.8 గంటల్లో బ్యాటరీ చార్జింగ్ కానుండగా, 7.4 కిలోవాట్ల బ్యాటరీ 6.5 గంటల్లో, 50 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జర్ కేవలం 55 నిమిషాల్లో పూర్తిగా రీచార్జికానున్నది. టాటా నెక్స